మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 188 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## 16న ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

**- మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలే ఎజెండా**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 16న దిల్లీకి వెళ్లనున్నారు. అదే రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశముంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి చాలా రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేస్తున్నప్పటికీ.. సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఈనెల 16న మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లి పార్టీ అగ్రనేతలతో చర్చించనున్నారు. అలాగే, నామినేటెడ్ పదవులకు సంబంధించి ఇప్పటికే 27 పేర్లతో ఓ జాబితా సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# భారీ రుణభారమే.. పెనుభారం

**కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా 50శాతానికి పెంచండి**

- పదవ ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్ వినతి
- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్
- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నాం
- గత ప్రభుత్వం అప్పలతో వడ్డీల భారం
- రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని వినతి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సంఘాన్ని కోరారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో మిగతా 2లో..







## రుణం భారం తగ్గించుకోవాలి

- అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు
- ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహిళలు
- ఆర్టీసీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెరిగిన అవసరాలు, నూతన మార్గాలను ఇందుకు ప్రతిపాదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసీపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మి పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మహాలక్ష్మి పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ. 2,840.71 కోట్లు ఆదా మిగతా 2లో..




## హుస్సేన్‌సాగర్‌లో గణేశ్ నిమజ్జనం చెయ్యొద్దు

**- హైకోర్టు ఆదేశాలు పోలీసుల అమలు**
**- పీవోపీ విగ్రహాలను నీటికుంటల్లోనే నిమజ్జనం చెయ్యాలి**
**- 2021 మార్గదర్శకాలనే పాటించాలన్న ధర్మాసనం**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన వేడుకలపై తెలంగాణ హైకోర్టు స్పష్టత ఇచ్చింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది.పీవోపీ విగ్రహాలను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని ఆదేశించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణెలిష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం మిగతా 2లో..

### పొలిట్రిక్స్

మాజీలెగరేస్తారటజి
మాసిపోయిన కాలరు ,
పురపాలక ఎన్నికల్లో
పూసుకుని అత్తరు !

మంచి, చెడు చెవికెక్కని
మాజీల చేతలు ,
నమ్మడానికెవడండీ
ఇక్కడ దద్దమ్మలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

## కులగణన పూర్తిచేసి నివేదిక సమర్పించండి

**- ప్రక్రియ మూడు నెలల్లో చేపట్టాలి - రాష్ట్రప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్, (ప్రజా మంటలు):



తెలంగాణలో కులగణన విషయం హైకోర్టుకు చేరింది. కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో బీసీసీ కుల గణన మూడు నెలల్లో చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఎర్ర సత్యనారాయణ రిట్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సత్యనారాయణ తరఫున నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ లోపు బీసీ గణన చేపట్టి నివేదిక సమర్పించాలని పేర్కొంది.


## రాజ్యాంగబద్ధంగానే వ్యవహరించాం

**- నిబంధనల మేరకే గాంధీ నియామకం :కాంగ్రెస్**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ ఛైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను భారాస ఎమ్మెల్యేను అని పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ చెప్పారు. భారాస నేతలతో పీఏసీ ఛైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం?. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు ఇచ్చారని అన్నారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని భారాస నేతలు కొన్ని రోజులు తిరిగారు. అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. భారాస వైఖరి మారలేదని చెప్పి.. లోక్‌సభ ఎన్నికల్లో జీరో తీర్పు ఇచ్చారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు భారాసకు లేదు. ఇప్పటికైనా భారాస నేతలు వ్యవస్థలను గౌరవించాలని శ్రీధర్‌బాబు సూచించారు. ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్‌గా నియమించినట్టు అర్థం చేసుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, రూల్ బుక్ ప్రకారమే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నామన్నారు. స్పీకర్ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోమన్నారు. స్పీకర్ విషయంలో కూడా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చేసిందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ఎవరిని నియమించిందో అందరికీ తెలుసన్నారు. మిగతా 2లో..

### ప్రజా నాడి




## భద్రాద్రిలో గోదావరి "ఉగ్ర" రూపం..



మొదటి పేజీ తరువాయి

# భారీ రుణభారమే.. పెనుభారం




జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.కాగా రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించుకునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే మిత్తీలకే ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇ క్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాజ్యాంగబద్ధంగానే వ్యవహరించాం

తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిని అని గాంధీ చెప్పుకున్నారని.. తాను బీఆర్ఎస్ నాయకుడిని అని గాంధీ చెప్తుంటే కాదని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకుల మధ్య సఖ్యత లేకపోతే తాము ఏం చేస్తామన్నారు. పీఏసీ చైర్మన్‌కు ఆ పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలు ఉన్నాయో తమకేం తెలుసని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎంని కలిశా అని గాంధీ చెప్పారన్నారు. పొద్దున, మాధ్యాహ్నం తేడా లేకుండా మాట్లాడేది ఇద్దరే అని... కేటీఆర్, హరీష్ తప్ప ఆ పార్టీలో మాట్లాడే నాయకులే లేరా అని ప్రశ్నించారు. అసలు బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఆ పార్టీలో ఇద్దరు తప్పా నాయకులు ఎవరూ లేరా అని నిలదీశారు. ఎమ్మెల్యే పార్టీ మార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. 'కోర్టు పరిధిలో ఉన్న అంశాలని తాము మాట్లాడలేం కదా. కోర్టులను మేం తప్పకుండా గౌరవిస్తాం. ఏం చేయాలో హైకోర్టు చెప్పలేదు. నాలుగు వారాల్లో పక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచరి వ్యవస్థలో న్యాయ వ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుంది అనే అంశంపై చర్చ జరుగుతోంది.10 షెడ్యూల్ ప్రకారం ఇంత టైంలో నిర్ణయం జరగాలని చెప్పలేదని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాగా.. అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నియమితులయ్యారు. ఆయనతో పాటు అంచనాల కమిటీకి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను చైర్మన్‌లుగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ నియమించారు. తెలంగాణ శాసనసభ, శాసనమండలి బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ మూడు కమిటీలకు ఎన్నికలు జరిగినట్లు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు వెల్లడించారు. ప్రతి కమిటీకి శాసనసభ నుంచి 9 మంది, శాసనమండలి నుంచి నలుగురు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. పీఏసీకి ఎన్నికైన సభ్యుల నుంచి అరికెపూడి గాంధీని, అంచనాల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి నలమాద పద్మావతి రెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి కె.శంకరయ్యను ఆయా కమిటీలకు చైర్మన్లుగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ నియమించినట్లు తెలుపుతూ సోమవారం బులెటిన్ విడుదల చేశారు.

# భద్రాద్రిలో గోదావరి "ఉగ్ర" రూపం..

- రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి..
- గణపతి నిమజ్జనానికి ఆంక్షలు విధించిన పోలీసులు..
- ఏజెన్సీలో పలుచోట్ల నిలిచిపోయిన రాకపోకలు..

భద్రాచలం సెప్టెంబర్ 10 (ప్రజా మంటలు):

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. చతిస్గడ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో ఇంద్రావతి నుంచి భారీగా సమ్మక్క సారక్క బ్యారేజ్ వద్దకు వరద నీరు చేరడంతో.. 1043280 క్యూసెక్కు వరద నీరు విడుదల చేశారు. దానికి తోడు తాలి పేరు వద్ద గేట్లు ఎత్తడంతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం ఉదయం 7.32 గంటలకు గోదావరి 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించగా, సాయంత్రం 5 గంటలకు 48. 2 అడుగులకు పెరగడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువనుండి పెద్ద ఎత్తున వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో గోదావరి ఇంకా పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఇలా ఉండగా భద్రాచలం ఏజెన్సీ లోని పలు ప్రాంతాలలో రహదారి పైకి గోదావరి ప్రవహించడంతో రవాణా కు అంతరాయం ఏర్పడింది. గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తునడంతో పట్టణ పోలీసులు ఆంక్షలు విధించారు. సందర్శకులు, భక్తులు గోదావరి నది సందర్శన నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల సహకరించి గోదావరి వరద సందర్శనకు రావద్దు అని పట్టణ పోలీసులు కోరారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహి స్తున్నడంతో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు జిల్లా కలెక్టర్ జితీష్ వి. పటేల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్ తో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన ముంపు ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.







# రుణం భారం తగ్గించుకోవాలి

అయ్యాయని మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 7,292 బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని.. వడ్డీ రేట్ల తగ్గింపు, అప్పుల రీకన్‌స్ట్రక్చన్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తోందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌సాగర్‌లో గణేశ్ నిమజ్జనం చెయ్యొద్దు

తీసుకున్నట్టు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెశ్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహతయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహా, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు.మరోవైపు హుస్సెన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణెశ్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది.




# పార్టీ ఫిరాయిస్తే పీఏసీ ఇస్తారా!

## - ఆ పదవి గాంధీకి ఎలా ఇస్తారు! - విపక్షాల విసుర్లు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



ప్రజాపద్దుల కమిటీ పీఏసీ ఛైర్మన్ పదవి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఆయన చెప్పారు. అలాంటిది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఏ విధంగా ఇస్తారని వేముల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపకూడదనే దురుద్దేశంతోనే పదవిని గాంధీకి కట్టబెట్టినట్లు మాజీ మంత్రి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే దీన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా కేటాయిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి వేముల నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..' పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయం. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ లోపాలు ప్రజలకు తెలియకూడదనే ప్రతిపక్షానికి పదవి ఇవ్వలేదు. ఎన్నికల విధానంలో జరగాల్సిన పీఏసీ ఏర్పాటు సెలక్షన్ ప్రాసెస్‌లో జరిగింది. మా పార్టీ నేత హరీశ్ రావు నామినేషన్ వేస్తే తిరస్కరించారు. ఆ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినా ఎన్నికలు ఎందుకు జరగలేదు. శాసనసభ సంప్రదాయాలు తుంగలో తొక్కారు. అరికెపూడి గాంధీ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచమంతా చూసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరిన వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చినప్పుడు గాంధీ ఎందుకు ఖండించలేదు. పార్టీ మారిన నేతకు పీఏసీ ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ ఛైర్మన్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రాజ్యాంగం తెలంగాణలో మరో రాజ్యాంగం ఉందా?. రాజ్యాంగాన్ని కాపాడుతానంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ దీనికి సమాధానం చెప్పాలని అన్నారు.. అనర్హత వేటు వేయాలని మేము ఇచ్చిన పిటిషన్ స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉంది. పెండింగ్‌లో ఉండగా ఆయనకు పదవి ఎలా ఇచ్చారు. నాకేంటి సిగ్గు అన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఉంది. పీఏసీలో హరీశ్ రావు ఉంటే మీకు భయమెందుకు?. గాంధీని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి 'సమన్వయ్'

**తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉత్తమ పనితీరు**

**డైరెక్టర్ శిఖా గోయల్‌కు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్ సింగ్‌కు ప్రశంసా పత్రం**


**అభినందించిన సీఎం రేవంత్**

హైదరాబాద్ (ప్రజా మంటలు):
సైబర్ నేరాల నియంత్రణలో ఉత్తమ పనితీరును కనబరిచి జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్ వేదికగా జరిగిన ఇండియన్ సైబర్ క్రైమ్ కో–ఆర్డినేషన్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఆ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్‌కు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్ సింగ్‌కు సీఎం గారు ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు. సైబర్ నేరాల కట్టడికి జాతీయ స్థాయిలో 'సమన్వయ్' పేరుతో అనుసంధాన వ్యవస్థను రూపొందించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషించిన పాత్రకు కేంద్రం నుంచి ప్రశంసలు దక్కడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల్లోనూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ కీలక పాత్ర పోషించాలని సీఎం గారు అభిలషించారు.

# టోల్ ప్లాజాల వద్ద.. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్

**- ఇక ప్రయాణించిన దూరానికే ఛార్జీ..**

**- శాటిలైట్ ఆధారిత టోల్‌ను నోటిఫై చేసిన కేంద్రం**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు దిశగా మరో ముందడుగు పడింది. ఎప్పటి నుంచో ఈ విధానాన్ని తీసుకొస్తామని ప్రకటిస్తూ వస్తున్న కేంద్ర రవాణా శాఖ..తాజాగా దీన్ని నోటిఫై చేసింది. ఈ మేరకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనలను (2008) సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం.. టోల్ ప్లాజాల వద్ద కొత్తగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న ఫాస్టాగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీకి అదనంగా ఈ కొత్త విధానం అమలు కానుంది.నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌తో కూడిన ఆన్ బోర్డు యూనిట్ (ాఃజ) కలిగిన వాహనాలు టోల్ ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు.. ప్రయాణించిన దూరానికి గానూ టోల్ ఫీజు ఆటోమేటిక్‌గా చెల్లింపు జరిగిపోతుంది. ఈ తరహా వాహనాలకు ప్రత్యేక లేన్‌లను అమర్చనున్నారు. నావిగేషన్ డివైజ్ లేని వాహనాలకు సాధారణ టోల్ ఛార్జీలే వర్తిస్తాయి. అలాగే, కొత్తగా 20 కిలోమీటర్ల వరకు జీరో టోల్ కారిడార్‌ను తీసుకొచ్చారు. అంటే జాతీయ రహదారిపై 20 కిలోమీటర్ల వరకు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ప్రయాణిస్తే దూరానికి తగ్గట్లు టోల్ చెల్లించాల్సి ఉంటుంది.టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తోంది. ఒకప్పుడు మాన్యువల్‌గా చెల్లించే విధానం ఉండగా.. కొన్నేళ్ల క్రితం ఫాస్టాగ్‌ను తీసుకొచ్చారు. దీంతో కొన్ని సెకన్ల పాటు వాహనం ఆపి తర్వాత ముందుకెళ్లాల్సి ఉంటుంది. పైగా కిలోమీటర్లతో సంబంధం లేకుండా టోల్ చెల్లించాల్సిందే. కొత్త విధానంలో వాహనంలో ఉండే డివైజ్ ఎంత దూరం ప్రయాణించిందీ లెక్కగడుతుంది. దీంతో ప్రయాణించిన దూరానికే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. పైగా టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేదు. తొలుత ప్రధాన జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ విధానాన్ని అమలు చేసి... తర్వాత దేశవ్యాప్తంగా తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# సైబర్ నేరాల నిరోధానికి ప్రణాళిక

**- ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ**

**- దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక**

**- సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ౹÷నాన్షియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్ధవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.



# శాంతించని వైద్యులు

**- విధుల్లో చేరేందుకు ఆర్‌జీకర్ కళాశాల డాక్టర్ల నిరాకరణ**

**- సుప్రీం వద్దన్నా కొనసాగుతున్న నిరసనలు**

కోల్‌కత్తా (ప్రజా మంటలు):
కోల్‌కతాలోని ఆర్‌జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది.నిరసన చేస్తున్న వైద్యులు నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని సుప్రీం కోర్టు ఆదేశించినా.. ఇంకా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తేలేదంటూ వైద్యులు చెబుతున్నారు."మా డిమాండ్లు నెరవేరేంత వరకు ఈ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కతా పోలీస్ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్‌లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాము. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయి" అని వైద్యులు తేల్చి చెప్పారు. కాగా.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచార ఘటనపై ఇటీవల విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు పశ్చిమ బెంగాల్ ఆరోగ్య శాఖ సమర్పించిన నివేదికను పరిశీలించిన సంగతి తెలిసిందే.రాష్ట్రంలో వైద్యుల నిరసనలతో ఇప్పటివరకు 23 మంది ప్రాణాలు కోల్పోయారని అందులో తెలిపింది. మరోవైపు, కేసు దర్యాప్తుపై కొత్తగా మరో నివేదిక ఇవ్వాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. అదే విధంగా వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా ఆందోళనలు చేస్తున్న వైద్యులు మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లోకి చేరాలని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. లేకపోతే కఠిన చర్యలు తప్పవని ధర్మాసనం హెచ్చరించింది. ఏ నిరసన అయినా, ఆందోళనలు అయినా.. విధులను విస్మరించి చేయడం సరికాదని.. తక్షణమే విధుల్లోకి చేరి రోగులకు సేవలందించాలని సూచించింది.మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు విధులకు హాజరైన వారిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు ఉండవని.. నిరసనలు కొనసాగిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. న్యాయస్థానం విధించిన డెడ్‌లైన్ పూర్తి అయినా.. వైద్యులు మాత్రం ఇంకా నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఆందోళనలను కొనసాగిస్తామని వైద్యులు తేల్చి చెప్పారు.

# హేమ కమిటీ నివేదికపై చర్యలేవి?

**- మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏం చేశారు?**

**- నాలుగేళ్లుగా ఖాళీగా కూర్చున్నారా..!**

**- కేరళ సర్కార్‌కు హైకోర్టు అక్షింతలు**



తిరువనంతపురం (ప్రజా మంటలు):
హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోంది. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..?అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తంచేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు..? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపుల వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి' అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడొద్దని, ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యలకు పరిష్కారం లభించకపోతే.. కొత్త చట్టాలను తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై పలు దిగ్భ్రాం÷–రతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ.. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచనలం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటుచేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

## మణిపూర్‌లో మళ్లీ ఆందోళనలు

**- ఇంటర్‌నెట్‌ను నిలిపివేసిన అధికారులు**

ఇంఫాల్ (ప్రజా మంటలు):మణిపూర్‌లో డ్రోణులు, మిసైల్ దాడుల నేపథ్యంలో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపి వేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన డ్రోణులు, మిసైల్ దాడుల వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయ్యాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కైరావన్‌బంద్ మహిళా మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మణిపూర్ ప్రాదేశికతతోపాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజీపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం నిరసనకారులు ఆందోళన చేపట్టారు. అందులోభాగంగా వారంతా రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రతా దళాలు నిలువరించాయి. ఆ క్రమంలో ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

# రుణమాఫీ ఇంకా అందని ద్రాక్షే..

**- పెంటపల్లి గ్రామంలో ఒక్కరికీ మాఫీ కాలేదు: కేటీఆర్**



హైదరాబాద్ (ప్రజా మంటలు):
స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణెళి నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

# వాయుసేననూ వదలని పైత్యం

**- లైంగిక వేధింపుల కలకలం.. - వింగ్ కమాండర్‌పై కేసు**

శ్రీనగర్ (ప్రజా మంటలు):
వాయుసేనలో లైంగిక వేధింపుల కేసు కలకలం సృష్టించింది. గత రెండేళ్లుగా వింగ్ కమాండర్ తనను మానసికంగా వేధించడంతోపాటు అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ జమ్మూ కశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బుద్గామ్ పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.శ్రీనగర్ బేస్‌లో వింగ్ కమాండర్ స్థాయి అధికారి డిసెంబర్ 31, 2023న తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అదే కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా అధికారిణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసహజ శృంగారంలో పాల్గొనాలని బలవంతం చేస్తున్నాడని.. గత రెండేళ్లుగా లైంగికంగా, మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి ఇంతకు ముందే తీసుకెళ్లినప్పటికీ న్యాయం జరగలేదని తెలిసింది.ఈ వ్యవహారంపై భారత వాయుసేన స్పందించింది. ఈ కేసు గురించి తమకు సమాచారం ఉందని వెల్లడించింది. దర్యాప్తులో భాగంగా శ్రీనగర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను బుద్గామ్ పోలీసులు సంప్రదించారని.. వారికి పూర్తిగా సహకరిస్తున్నామని వాయుసేనకు చెందిన ఓ సీనియర్ అధికారి మీడియాకు తెలిపారు.

# మత్స్య సంపద పెంపునకు ప్రణాళిక

## చేప పిల్లల పంపిణీ ద్వారా ఉపాధి

ఆదిలాబాద్,సెప్టెంబర్10 (ప్రజా మంటలు):
రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా ఆదుకు నేందుకు ఏటా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది కూడా చేప పిల్లలను పంపిణీ చేసేందుకు మత్స్యశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 68 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద చేప పిల్లల పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో మత్స్యశాఖ పరిధిలో 62 చెరువులు, గ్రామ పంచాయతీ పరిధిలో 220, మరో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. మొత్తం 68 సొసైటీల పరిధిలో 4230 మంది మత్స్యకార్మికులు ఉన్నారు. పెంచిన చేపలను మార్కెట్‌కు తరలించి విక్రయించేందుకు కార్మికులకు వాహనాలు, వలలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించి అండగా నిలుస్తోంది. జిల్లాలో ఈ ఏడాది ఉచితంగా చేప పిల్లలను వదిలేందుకు అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురియడంతో మరిన్ని చెరువులు, కుంటలలో చేప పిల్లలనుపెంచాలని భావిస్తున్నారు. గతంలోనే శాటిలైట్ ద్వారా ప్రత్యేక సర్వేను చేపట్టిన అధికారులు జిల్లాలో నీటి నిల్వలను గుర్తించారు. ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన 30 చెక్‌డ్యాంలలో కూడా చేప పిల్లలను వదిలేందుకు సిద్ధమవుతున్నారు. స్థానికంగా మంచి డిమాండ్ ఉన్న కట్ల, రోకు, బొచ్చ, బంగారు తీగ లాంటి చేప పిల్లలను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 10లక్షల యూనిట్ విలువ గల చేపల మార్కెట్ నిర్మాణానికి నిధులు కేటాయించనున్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో చేపల మార్కెట్‌ను నిర్మించేందుకు స్థలాలను గుర్తిస్తున్నారు. రొయ్యల పెంపకంపై ప్రత్యేక దృష్టి..జిల్లాలో అందుబాటులో ఉన్న రిజర్వాయర్, ప్రాజెక్టులలో రొయ్యల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు, చిక్‌మాన్ ప్రాజెక్టులలో చేప పిల్లల పెంపకంతో పాటుయ్యల పెంపకంపై దృష్టి సారించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో ఏడాదంతా సరిపడా నీటి నిల్వలు ఉండే అవకాశం ఉండడంతో రొయ్యల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే మార్కెట్‌లో రొయ్యలకు మంచి డిమాండ్ కూడా ఉండడమే వీటి పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. రొయ్యల పెంపకంతో మత్స్య కార్మికులకు 3 కాలాల పాటు ఉపాధి దొరకడంతో పాటు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కానీ చేపలు పెంచే రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో రొయ్యలను పెంచితే సరైన దిగుబడులు రావని మత్స్యకార్మికులు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా రొయ్యల పెంపకానికి ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## అక్టోబర్ 3 నుంచి 12 వరకు నిర్వహణ

బాసర,సెప్టెంబర్10(ప్రజా మంటలు):
బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 3వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 12వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆలయ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేసే అదికారులు పాల్గొని భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# పంచాయితీలను బలోపేతం చేయాలి

## గ్రామాభివృద్ధికి ఉపాధి పథకం జోడించాలి

హైదరాబాద్, సెప్టెంబర్10(ప్రజామంటలు): కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్ల మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించు కోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని ఇప్పటికే సర్పంచులు సైతం అంగీకరించారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన అగ్నివేశ్

## సెప్టెంబర్ 11... అగ్నివేశ్ వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఆర్య సమాజ్ నేత, సామాజిక ఉద్యమ కారుడు స్వామి అగ్నివేశ్ (80) తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు, పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్వామి అగ్నివేశ్ భ్రూణహత్యలు, వెట్టిచాకిరి, మహిళా సమస్యలపై, సామాజిక అంతరాలపై గొంతెత్తారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు సంపూర్ణ మద్దతు తెలపడమే కాకుండా, ఉద్యమ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొని, ఉద్యమ కారులను బలం చేకూర్చారు. 1939 సెప్టెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళంలోని సనాతన బ్రాహ్మణ కుటుంబంలో 1939 సెప్టెంబర్ 21న జన్మించారు. ఆయన అసలు పేరు వేపా శ్యాంరావు. నాలుగేళ్లకే తండ్రి మరణించడంతో అనంతరం ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న శక్తి అనే రాజ్యంలో దివాన్ అయిన తన తాత వారింట పెరిగారు. కోల్‌కతా లోని సెయింట్ గ్లేవియర్ కాలేజీ న్యాయశాస్త్రం, వాణిజ్యంలో డిగ్రీలు సంపాదించారు. కోల్‌కతా లోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. సభ్యసాచి ముఖర్జీ అనే ప్రఖ్యాత న్యాయవాది వద్ద జూనియర్ లాయర్‌గా పనిచేశారు. ఆ తర్వాత సభ్యసాచి ముఖర్జీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. ఆర్య సమాజ్ సూత్రాలతో 1970లో "ఆర్యసభ" అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అంతేకాక, ఆయన ప్రముఖ న్యాయవాదిగా మత పరమైన సమస్యలపై మాత్రమే కోర్టులో వాదించే వారు. ఎన్నో సామాజిక సమస్యలపై పోరాటం చేశారు. ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలు ఎక్కువగా చేయిస్తున్న రోజుల్లో అందుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల హక్కులు, భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్య వర్తిత్వం వహించారు. 1977లో హర్యానాలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేగాక, మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 1981లో ఆయన మంత్రిగా ఉన్న సమయం లోనే బాలల వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు "బాండెడ్ లేబర్ లిబరేషన్ ఫ్రంట్"ను స్థాపించారు. మాయిస్టులతో చర్చలు జరపడంలో కీలకంగ పాత్ర పోషించారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముఖ్యంగా ఢిల్లీ చుట్టుపక్కల ఉండే క్వారీల్లో కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. హత్యానేరం ఆరోపణల్లో 14 నెలలు జైలు శిక్ష కూడా అనుభవించారు. 2011వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అగ్నివేష్ కూడా పాలు పంచు కున్నారు. కొందరు నిరసన కారులు తన మీద వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలతో దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆయన ఆందోళనల నుంచి విరమించు కున్నారు. 2011 సంవత్సరంలోనే మావోయిస్టులు కిడ్నాప్ చేసిన ఐదుగురు ఛత్తీస్‌గఢ్ పోలీసులను విడిపించడంలో మావోయిస్టులతో జరిపిన బృందంలో అగ్నివేష్ కూడా ఒకరు.



1970లో సన్యాసం స్వీకరించారు స్వామి అగ్నివేష్. అయితే, ఆయన మీద హిందూ వ్యతిరేక ముద్ర పడింది. ఒడిశాలోని పూరీ జగన్నాథ్ ఆలయాన్ని హిందుయేతరుల కోసం కూడా తెరవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ శివలింగం కేవలం ఓ మంచు ముక్క అంటూ అగ్నివేష్ కామెంట్స్ చేయడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్‌పై జార?ండ్ తదితర ప్రాంతాలలో ఆయనపై ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు పలుమార్లు దాడులు కూడా చేశారు. అయితే, అగ్నివేష్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. సెంటిమెంట్ మిళితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. 2008లో ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో జరిగిన జమైత్ ఉలేమా ఈ హింద్ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు హిందూ సంఘాల నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఎవరో కొందరు ఉగ్రవాదులు చేసే తప్పుడు పనులకు మొత్తం మతాన్ని తిట్టడం సరికాదని ఆయన అన్నారు. అసలు అమెరికానే నెంబర్ వన్ టెర్రరిస్టు అని కూడా అన్నారు.

అగ్నివేష్ బిగ్ బాస్‌లో కూడా పాల్గొన్నారు. 2011 సంవత్సరంలో నవంబర్ 8 నుంచి 11 వరకు హిందీ బిగ్ బాస్ హౌస్‌లో అతిథిగా ఉన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్యవర్తిత్వం వహించారు. భిన్న మతాల మధ్య పలు అంశాలపై ఆయన వారధిగా పనిచేశారు.

తెలంగాణ ఉద్యమానికి స్వామి అగ్నివేష్ మొదటినుంచి సంపూర్ణ మద్దతుగా నిలిచి, ఉద్యమ సందర్భంలో జరిగిన సమావేశాలు, కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. కాలేయ సంబంధిత సమస్యతో ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో చేరి, శరీరంలో కొన్ని అవయవాలు విఫలం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) చెందడంతో కొద్ది రోజులు ఆయన వెంటిలేటర్ పైనే చికిత్స పొందుతూ, 2020 సెప్టెంబర్ 11న శుక్రవారం మృతి చెందారు. ఆధ్యాత్మికం, మత పరమైన అంశాలపై స్వామి అగ్నివేశ్ పలు పుస్తకాలు కూడా రాశారు. రాజీవ్ గాంధీ నేషనల్ సద్భావనా అవార్డు, రైట్ లైవ్లీహుడ్ అవార్డులు ఆయనను వరించాయి.

# మాటే మనసుకూ భరోసా ఆత్మహత్య ఆపగల మరణం

## ఆత్మహత్యలు వద్దు - నిండైన జీవితం ముద్దు

ఆత్మహత్మలకు పాల్పడేవారి సంఖ్య నానాటికి పెరుగుతున్నది. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం, మానవ సంబంధాలు తగ్గడం, వ్యక్తులలో జీవన నైపుణ్యాలు కొరవడడమే ప్రధాన కారణం. ప్రస్తుత ఆధునిక జీవన విధానంలో చిన్న సమస్యను పరిష్కరించుకోలేక చావే పరిష్కారమని భావిస్తున్నారు.

### సహాయం కోరడానికి స్టిగ్మా ఒక ప్రధాన అడ్డంకి

ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వ్యక్తి ఇతరుల సహాయం కొరడానికి స్టిగ్మా ఒక ప్రధాన అడ్డంకిగా ఉంది. వ్యక్తిలో ఆశను ప్రోత్సహించడం ద్వారా ఆత్మహత్య ఆలోచనలు మార్చడం వలన ఆత్మహత్యల రహిత సమాజాన్ని సృష్టించవచ్చు. ఆత్మహత్య ఆలోచనలను అధిగమించి జీవితాశయాన్ని నెరవేర్చుకున్న వ్యక్తుల జీవిత కథలను తెలియచేయడం ద్వారా వ్యక్తులు తమవంతు సహాయం చేరుకోవడంలో చాలా శక్తివంతమైనవిగా పనిచేస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు కలిగిఉన్న వ్యక్తుల భావోద్వేగ బాధలు, ఆత్మహత్య ఆలోచనలు లేదా ప్రయత్నం మరియు వారి రికవరీ అనుభవాల వ్యక్తిగత కథలు ఇతరులకు కూడా ఆశావాదాన్ని ప్రేరేపించగలవు, కష్టాలను ఎదుర్కొనే మనోధైర్యాన్ని నింపుకోగలరు. ఆత్మహత్యల నుండి బయట పడ్డ వారి కొత్త సాధారణ జీవితాన్ని ఎలా అనుభవించాలో అనుభవాలను పంచుకునే వ్యక్తులు, ఆత్మహత్య నష్టాన్ని అనుభవిస్తున్న ఇతరుల నష్టాన్ని తట్టుకుని జీవించగలరని నమ్ముతారు.

### పరోక్ష సంకేతాలను పరిశీలించాలి

ఆత్మహత్యకు పాల్పడే వారిలో కొన్ని మార్పులు గమనించవచ్చు. ఒంటరితనంనకు ఇష్టపడటం, మద్యం అతిగా సేవించటం, ప్రతికారం తీర్చుకోవడం గురించి ఎక్కువగా మాట్లాడటం, తీవ్ర మానసిక ఒత్తిడిని ప్రదర్శించడం, అతిగా నిద్ర పోవడం, రాత్రి సమయంలో నిద్ర పోకుండా అతిగా ఆలోచించడం, అనవసర (ప్రాధాన్యతలేని) విషయాల పట్ల అతిగా స్పందించటం, అసలు స్పందించక పోవటం, చనిపోతున్నాని ముందుగానే పరోక్షంగా సంకేతాలు ఇవ్వడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలాంటి చేష్టలను ముందుగానే స్నేహితులు, కుటుంబసభ్యులు పరిశీలించి సైకాలజిస్ట్ ను సంప్రదించడం ద్వారా కౌన్సెలింగ్, సైకాలజికల్ థెరపీ ద్వారా కొంత వరకు ఆత్మహత్య ఆలోచలను నివారించవచ్చును.

### జీవితం పై ఆశను సృష్టిద్దాం ఆత్మహత్యలు నివారిద్దాం

చర్య ద్వారా ఆశను సృష్టించడం అనేది ఆత్మహత్యకు ప్రత్యామ్నాయం ఉందని గుర్తుచేస్తుంది. ప్రజలందరిలో విశ్వాసం మరియు వెలుగును ప్రేరేపించడమే లక్ష్యంగా పనిచేయాలి. ఆత్మహత్యను నివారించడం సాధ్యమవుతుంది. ఎవరైనా వ్యక్తులు చీకటి క్షణాల్లో బ్రతుకుతున్న వారిలో వెలుగును ప్రసాదించడానికి, ఆత్మహత్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వారికి లేదా ఆత్మహత్యతో బాధపడుతున్న వారికి మాట సాయం, వారికి అవసరమైన మద్దతు ఇవ్వడంలో సమాజ పాత్ర ఉంది.

### ఆత్మహత్య ఆలోచనలు సంక్లిష్టం

ఆత్మహత్యకు దారితీసే కారకాలు మరియు కారణాలు సంక్లిష్టంగా ఉంటాయి. ఆందోళన మరియు డిప్రెషన్ వంటి మానసిక ఆరోగ్య పరిస్థితులు కూడా ఒక కారణమవుతాయి. ఆత్మహత్య చేసుకునే వ్యక్తులు తమ స్నేహితులు, కుటుంబం మరియు చుట్టుపక్కల వారితో కలవడానికి ఇబ్బందిని ఎదుర్కొంటారు. ఒంటరిగా ఉండడానికి ఇష్ట పడుతూ ఉంటారు. చర్య ద్వారా ఆశను సృష్టించడం ద్వారా, ఆత్మహత్య ఆలోచనలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు జీవితం పై ఆశ పెరగడానికి వారి పట్ల శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. మీరు తన పట్ల శ్రద్ధ వహిస్తున్నారని చూపించడం ద్వారా ఎవరికైనా ఆశను అందించడంలో మీరు సహాయపడవచ్చు. ఎవరైనా తమ బాధలు లేదా ఆత్మహత్య ఆలోచనలు అనుభవాలను చెబితే వినడానికి సమయం మరియు స్థలాన్ని కేటాయించడం ద్వారా వారిలో ఆత్మహత్య ఆలోచనలు తగ్గించడానికి సహాయపడుతుంది. ఆత్మహత్య ఆపగల మరణం. చిన్న చర్చ జీవితాలను కాపాడగలదు వ్యక్తిలో ఆశను సృష్టించగలదు అని గుర్తుంచుకోండి.

### క్షణికావేశం జీవితాన్ని చిదిమేస్తుంది

క్షణికావేశంలో తీసుకొనె నిర్ణయాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఆత్మహత్యలకు పురిగొల్పబడుతాయి. మనపై ఆధారపడిన, చిన్నప్పటి నుండి ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిలించడం భావమా. జీవితంపై సరైన అవగాహన, దృక్పథం లేకపోవడం మూలంగా ఆత్మహత్య ఆలోచనలు మదిని తొలచివేస్తూ ఉంటాయి. సమస్యలకు పరిష్కారమే లేదని భావిస్తున్నారు. ఒక్క క్షణం సానుకూలంగా ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారం కళ్లముందు కనిపిస్తుంది.

### ఆత్మన్యూనతతో ఆత్మహత్య భావనలు

ఆత్మహత్యలకు ఎన్నో కారణాలు అందులో ప్రధానంగా మారుతున్న కాలానుగునంగా మారలేకపోవడం, తనపై తనకు నమ్మకం సన్నగిల్లడం, ఆత్మన్యూనత, జీవితంలో ఎదురయ్యే సంఘటనలు ఎదుర్కోవాలనే ఆలోచనలు తక్కువ కావడం, ప్రతి దానికి ఇతరులతో తమను తాము పోల్చుకుని ఆత్మన్యూనతతో భావనలను కలిగిఉండడం, ఎప్పుడో జరిగిపోయిన వాటి గురించి అతిగా ఆలోచిస్తూ బాధపడడం, ఏవేవో సంఘటనలు జరుగుతాయని భావించి అనవసరమైన విషయాలను ఊహించుకుని భయపడడం, సామాజిక అంశాలు కూడా ఒక్కోసారి ఆత్మహత్యకు ప్రేరేపిస్తుంటాయి. ఆత్మహత్యలకు పాల్పడు వారిలో ఎక్కువగా ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగిన ఆర్థిక నష్టం భరించలేక, ఉద్యోగం సాధించటంలో వైఫల్యం పొందినవారు, భౌతిక, లైంగిక వేధింపులకు గురికావడం, కుటుంబ సామాజిక సంబంధాల లోపం, సమాజంలో స్తాయి కోసం శక్తికి మించి పనులు చేయడం, వృద్దాప్యంలో నిరాదరణకు గురికావడం, ప్రేమలో వైఫల్యం పొందడం,దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతూ, మానసిక వేదనతో, ఆత్మవిశ్వాసం కోల్పోయినట్లు అనిపించినవారు, సమాజంలో పరువుపోతుందన్న భయంతో బాధపడుతున్నవారు, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చలేకపోతున్నామనుకునేవారు, మత్తుమందులు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారు బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న వారు, పెద్దవారిలో అయితే కుటుంబ, ఆస్తి తగాదాల కారణంగా వివాహేతర సంబంధాలున్నవారు, దంపతుల్లో ఒకరిపై ఒకరికి నమ్మకం లేక అనుమానించుకునే వారు, లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంలో వైఫల్యం, చదువులో వెనుకబడినవారు ఇలా పలు కారణాలు ఉన్నాయి.

### ఆత్మహత్యకు పాల్పడే వారిని ముందుగా గుర్తించగలమా

ఆత్మహత్యకు పాల్పడే వారిలో కొన్ని మార్పులు గమనించవచ్చు. ఒంటరితనంనకు ఇష్టపడటం, మద్యం అతిగా సేవించటం, ప్రతికారం తీర్చుకోవడం గురించి ఎక్కువగా మాట్లాడటం, తీవ్ర మానసిక ఒత్తిడిని ప్రదర్శించడం, అతిగా నిద్ర పోవడం, రాత్రి సమయంలో నిద్ర పోకుండా అతిగా ఆలోచించడం, అనవసర (ప్రాధాన్యతలేని) విషయాల పట్ల అతిగా స్పందించటం, అసలు స్పందించక పోవటం, చనిపోతున్నాని ముందుగానే పరోక్షంగా సంకేతాలు ఇవ్వడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలాంటి చేష్టలను ముందుగానే స్నేహితులు, కుటుంబసభ్యులు పరిశీలించి సైకాలజిస్ట్ ను సంప్రదించడం ద్వారా కౌన్సెలింగ్, సైకాలజికల్ థెరపీ ద్వారా కొంత వరకు ఆత్మహత్య ఆలోచలను నివారించవచ్చును.

### క్షణం ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారం

క్షణికావేశంలో తీసుకొనె నిర్ణయాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఆత్మహత్యలకు పురిగొల్పబడుతాయి. మనపై ఆధారపడిన, చిన్నప్పటి నుండి ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిలించడం భావమా. జీవితంపై సరైన అవగాహన, దృక్పథం లేకపోవడం మూలంగా ఆత్మహత్య ఆలోచనలు మదిని తొలచివేస్తూ ఉంటాయి. సమస్యలకు పరిష్కారమే లేదని భావిస్తున్నారు. ఒక్క క్షణం సానుకూలంగా ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారం కళ్లముందు కనిపిస్తుంది.



డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి,
రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సెలర్
స్పెషల్ ఎడ్యుకేటర్, 9703935321

## శ్రీమహావిష్ణువుతో వినాయకుడి పాచికల ఆట

# సికింద్రాబాద్ లో వెరైటీ గణపతి మండపం సెట్టింగ్



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ (లష్కర్)లో వివిధ రకాల గణపతులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కలాసిగూడ ప్రాంతంలో శ్రీలక్ష్మీ గణపతి అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేషుడు వెరైటీగా ఉండి, భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ శ్రీమహావిష్ణువుతో కూర్చొని వినాయకుడు పాచికలు ఆడుతున్నట్లుగా ఏర్పాటు చేసిన విగ్రహాల సెట్టింగ్ బాగుంది. 108 రకాల స్వీట్లను తయారు చేసి, గణేషుడికి నైవేద్యంగా పెట్టారు.

# గణేష్ నవరాత్రుల ప్రశాంత నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం:

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జిల్లాలో సుమారు 2791 గణేష్ విగ్రహాల ఏర్పాటు.**

**మండపాలన్నింటిని జియో ట్యాగ్ చేసిన పోలీసులు**

**పెట్రోలింగ్ తో నిరంతర పర్యవేక్షణ**




**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని అన్నారు. గణేష్ మండపాల అనుమతులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించిన జిల్లా పోలీసులు అందుకు అనుగుణంగా ప్రతి మండపం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వాడుతోంది.... జిల్లా వ్యాప్తంగా 2791 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటన్నింటికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయటం జరిగింది. జియో ట్యాగ్ చేసిన మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబందించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా చర్యలు చేపట్టారు అంతే కాదు ఆ మండపం వద్దకు ఎలా వెళ్లాలి, ఏదైనా జరిగినప్పుడు త్వరగా ఆ ప్రాంతానికి చేరుకోవాలి అనేది సైతం మ్యాప్ తో సహా కనిపించే విధంగా గూగుల్ మ్యాప్ తో యాప్ ను అనుసంధానించారు . ఏ మండపం వద్దనైనా ఘర్షణ జరిగినట్లుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకావాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకోవడం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర పర్యవేక్షణ:

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోట్స్ వాహనాలతో రాత్రి, పగలు గణేష్ మండపాలతో పాటు అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ వివరించారు. జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులలో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని,గణేష్ నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వేంటనే అమలు చేయాలి

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్




**కోరుట్ల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** షెడ్యూల్డ్ కులాల జనాభా దామాషా ప్రకారం ఎబిసిడి వర్గీకరణ కావాలనే న్యాయ పోరాటం సుప్రీం కోర్టు తీర్పుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు, ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. మంగళవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ వర్గీకరణ అంటే కేవలం మాల మాదిగల పంచాయతీ కాదని 59 కులాల న్యాయబద్ధమైన పోరాటమని ఎస్సీ వర్గీకరణ వల్ల జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని, ఆగష్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ లకు అలాగే ఇవ్వబోయే నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పేట భాస్కర్ కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుంటదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ విద్యార్థులు ,నిరుద్యోగులు ఎంతో ఆశ పెట్టుకొని వేచి చూస్తున్నారని , వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు ఉండాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం, సురుగు శ్రీను (జగన్) జిల్లా అధికార ప్రతినిధి బెజ్జెంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్,శనిగారపు రాజేష్, కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు తెడ్డు గంగారాం, మండల నాయకులు పాలేపు సంజీవ్, పానుగంటి ప్రశాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**మెట్ పల్లి సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** హెచ్ఐవి పై ప్రజలు, విద్యార్థులు ఎలాంటి భయాందోళన పడాల్సిన అవసరం లేదని ఐసీటీసీ కౌన్సిలర్ అంగరి రమేష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు మెట్ పల్లి మండలం వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రభుత్వ ఐసీటీసీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసారు. ఎయిడ్స్ పేరు వింటేనే భయపడే రోజులు పోయాయి అని, ఈ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తులపై సమాజంలో ఎలాంటి వివక్షత, చూపకూడదని, అనుమానం ఉన్నవాళ్లు ఎలాంటి ఆందోళన చెందకుండా, మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ లోని ఐసీటీసీ విభాగంలో సంప్రదిస్తే ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ జీవో సిబ్బంది రవళి, పిల్లి రాణి, ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్, ఉపాధ్యాయులు ఏ. నర్సయ్య, విజయకుమార్, జగన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేసేవారికి గౌరవం,గుర్తింపు

## వెంకిర్యాలలో ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు



**జనగామ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తే, వారికి గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తుందని మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య అన్నారు. జనగామ మండలం వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి. శంకర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత 13 ఏళ్లుగా పాఠశాలలో సేవలందించి, విద్యార్థుల ఆధ్యాత్మిక అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులు దూడల రమేష్, నల్ల లలిత, బక్క విద్యారాణి ను ప్రమోషన్ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ, ఈ సందర్భంలో వారు విద్యార్థులకు స్టేషనరీ సామగ్రిని, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బత్తిని చొక్కయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గర్దాస్ లక్ష్మి, ఉపాధ్యాయులు రుద్రోజు మహేష్, జ్యోతి, వినోద రాణి, జగదాంబ, స్వరూపా, అలాగే ఆయాలు లక్ష్మి, ఎలేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయులకు సత్కారం చేస్తూ, వీడ్కోలు పలికారు.



జగిత్యాల జిల్లా పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోయినిపెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శిగా యాల్ల అమర్నాథ్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా శుభా కాంక్షలు తెలిపి, అభినందించిన ఎమ్మెల్యే. పాల్గొన్న అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ శ్రీదేవీ, కార్యవర్గ సభ్యులు

# సరైన పోషణ ఆరోగ్య పోషణ మాసం ప్రారంభం



**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ ప్రాజెక్టు తాటిపల్లి సెక్టర్ నర్సింగాపూర్ అంగన్వాడీ కేంద్ర పరిధిలో పోషణ మాసం 1 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించబడే కార్యక్రమాల్లో భాగంగా తాటిపల్లి సెక్టార్ లెవెల్ పోషణ మాసం పోషకాహార ప్రదర్శన మరియు ప్రీస్కూల్ కరికులం ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ గ్రామాలలో స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మరియు బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలను నిత్యం ఆహారంలో తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించబడునని తెలియజేశారు. మరియు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా సామ్ మాం అండర్ వేట్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి బాలామృతం ప్లస్ మరియు ఎగ్స్ పోషకాహారం పై తల్లులకు అవగాహన కల్పిస్తూ వారిని నార్మల్ స్థితికి తీసుకురావడం జరుగునని మరియు పోషణ మాసం థీమ్ లో భాగంగా ప్రీస్కూల్ పిల్లలచే కథల్లోని చిత్రాలను చూపిస్తూ కథ చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిఓ రవి బాబు మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రంలో మరియు స్థానికంగా లభించే పోషకాహారాన్ని తప్పనిసరిగా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర్ బాలికలు, తీసుకోవాల్సిందిగా, ఇంటి చుట్టుపక్కల పరిసరాలు నీళ్లు నిలవకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిందిగా మరియు అంగన్వాడీ కేంద్రానికి 2 1/2 సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ ప్రీస్కూల్ కు పంపించాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత, ఎంపిఓ కందుకూరి రవిబాబు, సూపర్వైజర్ లావణ్య గారు, ఏఎన్ఎం శకుంతల, పంచాయతీ కార్యదర్శి సురేష్, మహిళా సాధికారిక నుండి హేమ గౌతమి స్వప్న మేడం అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, లత, తాటిపల్లి సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, గ్రామస్తులు, అంగన్వాడి ఆయాలు పాల్గొనడం జరిగింది.

# ఎన్నమనేని శ్రీనివాస్ రావు 3వ వర్ధంతి

## యాచకులకు గొడుగులు,ఆహారం అందజేత



**కోరుట్ల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఎన్నమనేని శ్రీనివాస్ రావు 3వ వర్ధంతి ని పురస్కరించుకొని శ్రీనివాస్ రావు సతీమణి అమూల్య, తల్లి ప్రేమలత, కుమార్తె వివర్ధిని, కుమారుడు నందకిషోర్ రావుల ఆధ్వర్యంలో సుమారు 25 మంది యాచకులకు గొడుగులు మరియు ఆహారం శ్రీనివాసరావు జ్ఞాపకార్థం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వర్షాకాలంలో యాచకులు వర్షంలో తడవకుండా ఉండాలనే ఉద్దేశంతో యాచకులకు గొడుగులు పంపిణీ చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు సతీమణి అమూల్య, తల్లి ప్రేమలత, కుమార్తె వివర్ధిని, కుమారుడు నందకిషోర్ రావు, మామ భీమారావు, అత్తమ్మ సుశీల, 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పి ని కలిసిన రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు

## జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్



**రాయికల్ సెప్టెంబర్ 10 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, రక్షణ చట్టాలు వంటి అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సదస్సుకు ఎస్పీ ని హాజరు కావాలని కోరడం జరిగిందనీ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు. ఇట్టి అంశాలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని, వినాయక నిమజ్జనం అనంతరం ఇట్టి సదస్సు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య, బొంగొని శ్రీనివాస్, కార్య వర్గ సభ్యులు కల్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

## ఆత్మహత్యల నివారణపై గాంధీలో అవేర్నెస్




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, క్షణికా ఆవేశంలో, బాధలో ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని గాంధీ వైద్యులు పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాంధీ ఆసుపత్రిలో సైకియాట్రి డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఓపీ బ్లాక్ హాల్ లో ప్రజలకు సూసైడ్ లపై అవేర్నెస్ కల్పించారు. పీజీ , ఇంటర్న్షిప్ డాక్టర్లు ఈసందర్భంగా మానసిక సమస్యలు అనుభవించే వారి ప్రవర్తన, డాక్టర్ల వద్దకు వెళ్ళి ట్రీట్మెంట్ తీసుకున్న తర్వాత కలిగిన మార్పు గురించి వివరిస్తూ స్కిట్ ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి , గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ డా.కే.రవిశేఖర్ రావు లు మాట్లాడుతూ..ఎంతో విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని, చిన్న కారణాలతో అర్ధాంతరంగా ముగించుకోవద్దన్నారు. గత సంవత్సరం లక్షా 64 వేల మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరమన్నారు. ఒంటరితనం, ఒత్తిడి, ఆర్థిక, మానసిక సమస్యలు ప్రజలను తీవ్రంగా బాధను కలిగిస్తాయన్నారు. ఆ సందర్భంలో కుటుంబంలోని మిగితా సభ్యులు అండగా నిలవాలని కోరారు. గాంధీ లో ఉచితంగా మానసిక విభాగంలో వైద్య పరీక్షలు, ట్రీట్మెంట్ అందచేస్తున్నామని, దీనిని వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, కవితల పోటీల్లో విజేతలుగ నిలిచిన వారికి ప్రశాంసపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యుల్లత, సైకియాట్రి డిపార్ట్ మెంట్ ఇంచార్జ్ హెచ్ఓడీ డా.కే.అనుపమ, నర్సింగ్ సూపరింటెండెంట్ దయానిధి, నర్సింగ్ స్టూడెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంప్రదాయ రీతిలో భాగవత సప్తాహాలు ప్రారంభం



ధర్మపురి సెప్టెంబర్ 10 (రామకిష్టయ్య సంగన భట్ల, ప్రజామంటలు): రాష్ట్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణానికి ప్రత్యేకత ఉంది. గంభీర గౌతమీ (గోదావరి) నది తీరంలో వెలసిన తీర్థంగా, పలు దేవాలయాల సమాహారంతో క్షేత్రంగా, తన ఆస్థాన కవిగా, ఆస్థానానికి వన్నె తెచ్చిన కన్నడ ఆదికవిగా భావింప బడే, విక్రమార్జున చరిత్ర కావ్య కర్త పంప మహా కవి, ఆ కావ్యాన్ని తనకు అంకితం ఇచ్చిన సందర్భంగా, వేములవాడ రాజధానిగా పాలించిన చాళుక్య రాజు రెండవ అరి కేసరి ద్వారా దానమీయ బడిన బ్రాహ్మణ అగ్రహారంగా నేపథ్యం కలిగిన నేల ఇది. దేశంలోనే అరుదైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా విరాజిల్లుతోంది. అంతే కాదు ఆర్ష విజ్ఞాన సంపత్తికి, సనాతన సంప్రదాయ ఆచరణలకు అనాదిగా పట్టుకొమ్మగా నిలిచి, ధర్మ ప్రచార కేంద్రంగా, సభ్యతా సంస్కృతులకు ఆలవాలంగా ఉన్న ధర్మపురి తన ప్రాచీన వారసత్వ ఆచార వ్యవహారాలను కొనసాగిస్తూనే ఉంది. అలా ఏటా భాద్రపద శుద్ధ సప్తమి నుండి పౌర్ణమి వరకు లబ్ధ ప్రతిష్ఠులు పౌరాణికులచే భాగవత పురాణ ప్రవచనాలు జరుగు తుండడం క్షేత్ర వాసుల పురాకృత సుకృత ఫలితమే మరి. ఈ ఏడు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ



స్వామి దేవస్థాన అంతర్గత శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో, దేవస్థానము, శ్రీ శారదా మహిళా మండలి సంయుక్త నిర్వహణలో స్థానిక పౌరాణికులు పండితులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ భాగవత పురాణ సప్తాహం కొనసాగిస్తున్నారు.

### భాగవత పురాణ శ్రవణం ద్వారా ముక్తి లభ్యం:

భాగవత పురాణ శ్రవణం ద్వారా కలియుగంలో ముక్తి లభించగలదని, భక్తిశ్రద్ధ లతో భారత ప్రాచీన ఆర్ష విజ్ఞానానికి మూలాధారాలైన పురాణాలను శ్రవణం చేయాలని పౌరాణికులు, పాలెపు భరత్ శర్మ శర్మ ఉద్బాటించారు. క్షేత్రంలో శ్రీరామ లింగేశ్వరాలయంలో శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సౌజన్యంతో ఆయన సప్తాహ కార్య క్రమాన్ని ప్రారంభించారు. సనక సనందాదులు నారదునికి తెలిపిన విధానాన్ని, నారద పూర్వజన్మ వృత్తాంతాన్ని, పాండవుల మహా ప్రస్థానాన్ని, పరీక్షిత్తు పూర్వజన్మ



నేపథ్యాన్ని సోదాహరణంగా పౌరాణికులు విశ్వనాథ శర్మ శ్రవణానందంగా చేసిన ప్రవచనాన్ని క్షేత్ర వాసులు విని తరించారు. అధికసంఖ్యలో మహిళలు హాజరైనారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, స్థానిక శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో దేవస్థానం పక్షాన సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ఉప ప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్ , సిబ్బంది శారదా మహిళా మండలి సభ్యులు స్థానిక మహిళలు దేవస్థానం నుండి మేళతాళాలతో భరత్ శర్మ గృహానికి ఊరేగింపుగా వెళ్లి, పూలమాల శేష వస్త్రం అందజేసి, సాదరంగా ఆహ్వానించి, నగర సంకీర్తన కార్యక్రమం అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంనకు తీసుకొని రావడం జరిగింది. తదనంతరం మొదటగా భాగవత గ్రంథానికి పూజచేసి ప్రవచన కార్యక్రమము ప్రారంభించటం జరిగింది.

# చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిగా పట్టభద్రుల నియోజకవర్గంలో

## బీసీ అభ్యర్థులకే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు

కరీంనగర్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): చాకలి ఐలమ్మ పోరాటాల వీరనారి ఆమె ఉద్యమాలను ఆమె ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలందరూ హక్కుల కోసం పోరాటం చేయాలని ఈరోజు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెశి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ సాహసంగా అనేక మందిని ఎదిరించి పోరాటాలు చేసి బీసీల ఆత్మస్థైర్యం నింపిన వీర వనిత ఇలాంటి ఉద్యమ నాయకురాలిని ఆదర్శంగా తీసుకోవాలి రాబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానం లో జరిగే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాలని బీసీ సంఘాల జేఏసీ ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగింది జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీ లకు సముచిత స్థానం కల్పించాలి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీలందరూ



కూడా ఉద్యమ నాయకురాలి ఆశయ సాధనకు కృషి చేయాలి కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు మద్దతు ప్రకటిస్తే ఆ రాజకీయ పార్టీకే అందరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరుతున్నాం 60 శాతం ఓట్లు ఉన్నా బీసీలు ఇతరులకు ఎందుకు ఓట్లు వేయాలి అనేది మనం ఆలోచించాలి మన ఓట్లు మనమే వేసుకోవాలని ఈరోజు ఐలమ్మ వర్ధంతి సాక్షిగా మనమందరం ప్రమాణం చేయాలి బీసీలందరూ ఐక్యంగా లేకపోవడం వల్లే రాజకీయ పార్టీలు మనం పట్టించుకోవడం లేదు మనమందరం ఐక్యంగా ఉన్నప్పుడు అన్ని సాధించడం సాధ్యమవుతుంది కాబట్టి బీసీలరా అందరు మేల్కొని వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని రాబోయే పట్టభద్రులు ఎన్నికలలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం రాజకీయ పార్టీలు విస్మరిస్తే ఏ పార్టీ మద్దతు లేకున్నా స్వతంత్రంగా ఒక బీసీ అభ్యర్థిని బరిలో ఉంచి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. బీసీ, బీసీల ఐక్యతను కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపూర్ రవీంద్ర చారి, బీసీ నాయకులు గరిక కోటేశ్వర్, సాయి, రాజు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చాకలి అయిలమ్మ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శి

### భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం

జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చాకలి ఐలమ్మ మార్గదర్శి



కోరుట్ల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ1895 సెప్టెంబర్ 26న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో జన్మించిందని ఈమెకు ఐదుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కులవృత్తి జీవనాధారం 1940 నుంచి 44 మధ్యకాలంలో దేశ్ముఖ రజాకర్ల అరాచకాలకు ఎదురు తిరిగింది. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తి గ్రామంలో భూమిని కౌలుకు తీసుకొని వరి పంట పండించింది భూమి పై దొరలు దోచుకోవడం నిజాం నవాబు కాలంలో రజకార్ల సహాయంతో అరాచకాలు చేస్తుంటే పోరాటానికి నాంది పలికింది. పోరాటానికి నాంది పలికింది రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి, మొయినావుద్దీన్, ధర్మభీక్షం, షోయబుల్లా ఖాన్ షేక్ బందగిదొడ్డి కొమరయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్న విశ్వనాథం, ఎండి మౌలానా, పట్టణ కౌన్సిలర్స్ రజక సంఘం కోరుట్ల కమిటీ సభ్యులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతుల వద్దకు వెళ్లి వివరాలను సేకరించిన

### మల్లాపూర్ మండల వ్యవసాయ అధికారిణి లావణ్య



మల్లాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ కి అర్హత ఉండి కుటుంబ నిర్ధారణ లేకపోవడం వల్ల రుణమాఫీ కానీ రైతుల వద్దకు వెళ్లి వారి వివరాలను సేకరించిన మల్లాపూర్ మండల వ్యవసాయ అధికారిణి లావణ్య. మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో వయోభారం చెందిన మిట్టపల్లి . రాజవ్వ వారి ఇంటి వద్దకు వెళ్లి రుణమాఫీ వివరాలు కుటుంబ నిర్ధారణ పూర్తి చేసిన వ్యవసాయ అధికారులు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ సంధ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి, మిట్టపల్లి శేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన 'కూతురు'

### శోకసంద్రమైన చింతలపల్లి గ్రామం







ఎల్కతుర్తి సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): ప్రతి తల్లిదండ్రులు తమ అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకు ఉండాలని కోరుకుంటారు. కొడుకు తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని భావిస్తారు. కానీ, కొడుకులు లేని తల్లిదండ్రులకు కూతుర్లే కొడుకుల్లా మారి సేవలు చేస్తుంటారు. చివరకు ఆ కన్నవారు కన్నుమూస్తే అంతిమ సంస్కారాలు కూడా ఆ ఆడబిడ్డలే చేస్తుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఎల్కతుర్తి మండలంలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్, పద్మ భార్యాభర్తలు. వీరికి హారిక, అక్షయ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హారికకు వివాహం జరిగింది. అక్షయ తల్లిదండ్రులతో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. పది రోజుల క్రితం అశోక్ కు గుండెపోటు రావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అశోక్ అంతిమ సంస్కారాలు చింతలపల్లి లో మంగళవారం జరిగాయి. అశోక్ కు కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు హారిక కుండపట్టి, తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. అశోక్ అకాల మరణంతో చింతలపల్లి విలేజ్ శోకసంద్రంలో మునిగింది. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం ఆ గ్రామస్తులను కలచివేసింది. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో స్నేహితులు, తోటి జర్నలిస్టులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.



ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నూతనంగా సారంగాపూర్ మండల ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్. గంగాధర్

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నిరుపేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

### తహసిల్దార్ ఖయ్యూం



రాయికల్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): భవిష్యత్తులో నిరుపేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తహసిల్దార్ ఖయ్యూం అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 265మందికి కంటి పరీక్షలు చేయగా 84 మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించి 44 మందిని ఆపరేషన్ కోసం హాస్పిటల్ కు వైద్యుతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 1913 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, సబీర్ మహమ్మద్, ప్రభాకర్, లయన్స్ క్లబ్ మాజీ డిసీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, కాటి పెల్లి రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు ఎద్దండి దివాకర్, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్, గంట్యాల ప్రవీణ్, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, గ్రామీణ వైద్యులు ప్రవీణ్, ఉప్పుల నవ్య, యువకులు బాపురపు రాజీవ్, మారంపల్లి రాం కి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బీజేపీ సంస్థాగత సభ్యత్వం ప్రారంభం



జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం సభ్యత్వ నమోదు కార్యక్రమం జగిత్యాల జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్క కార్యకర్త నమోదు చేసుకోవాలని, దేశంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నారని ప్రతి కార్యకర్త కష్టపడి ఎన్నికల్లో గెలుపుకు సహకారం చేశారని అదేవిధంగా ఈ సభ్యత్వ నమోదు చేయాలని ఎవరైతే సభ్యత్వ నమోదు చేసుకుంటారు వారి సభ్యత్వం నేరుగా కేంద్ర పార్టీకి చేరుతుందని మన జిల్లాలో అత్యధిక నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి బూతు స్థాయిలో కార్యకర్త నాయకులు ప్రతి బూత్ లో 200 మంది సభ్యత్వం చేయించాలన్నారు, సభ్యత నమోదు కోసం 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా ప్రాథమిక సభ్యత్వ నమోదును కార్డును ఆన్లైన్ ద్వారా పొందవచ్చు,వచ్చేవి గ్రామీణ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసిలు ఎలక్షన్లు మరియు రాబోయే మున్సిపల్ చైర్మన్ ఎలక్షన్లు జరుగుతాయని దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి సభ్యత్వం నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ డాక్టర్ రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, డాక్టర్ యాదగిరి బాబు, కన్నం అంజయ్య, రాంబాబు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మరియు జిల్లా, మండల, పట్టణ పదాధికారులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత హేమలతకు సన్మానం



సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు): ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న పిఈటి టీచర్ హేమలతకు మంగళవారం నారాయణగూడ లోని ఉమెన్స్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఈ సందర్భంగా టీచర్ హేమలతను ఘనంగా సత్కరించారు. ఇటీవల టీచర్స్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హేమలతకు ఉత్తమ టీచర్ అవార్డును బహుకరించింది. ఈ కార్యక్రమానికి పలువురు విద్యావేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్
### వాహనాలు మొబైల్ ఫోన్లు స్వాధీనం




**కొడిమ్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలో గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నారనే సమాచారంతో పూడూరు గ్రామంలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొన్నామన్నారు. వారి వద్ద నుండి 12కేజీల, 5 ఫోన్లు, 2 బైక్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణపతి హవనము



**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి గణేష్ మండపం వద్ద మంగళవారం గణపతి హవనం ఘనంగా నిర్వహించారు. మోదకాలతో హవనాన్ని కొనసాగించారు. వైదిక క్రతువును సిరిసిల్ల కపిల్ శర్మ ,కేదార్ శర్మ నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ ఆశీర్వచనం చేశారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన
### ఆదివాసీ గోండు గూడెం ప్రజలు



**బీర్పూర్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** బీర్పూర్ మండలం మంగెల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గోండు గూడెం ప్రజలు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, మాజీ సర్పంచ్ లు శారద నరేందర్, మహిపాల్ రెడ్డి, మారుతి, మాజీ ఎంపీటీసీ నారపాకా రమేష్, మాజీ ఉప సర్పంచ్ హరీష్,రామచంద్రం, భీం రావు, జలపతి, శ్రీనివాస్, లక్ష్మణ్, మానుకు ప్రవీణ్, వినోద్,గోండు గూడెం ఆదివాసీ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన భోగ నాగరాణి, మ్యాన రమాదేవి లను శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో సన్మానించిన పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం

## ప్రధాన పార్టీలు ఎమ్మెల్సీగా పోటీకి అవకాశం ఇవ్వకుంటే స్వతంత్రంగా బరిలో ఉంటా
### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజా మంటలు) :** ప్రధాన రాజకీయ పార్టీలు తనకు ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వనట్లయితే స్వతంత్రంగా బరిలో ఉంటానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాజకీయలకు అతీతంగా విద్యా వ్యవస్థ ను నడుపుతున్నాం.జీవన్ రెడ్డి పోటీ లో ఉండను అని నాతో చెప్పారన్నారు.ఉత్తర తెలంగాణ కు గర్వ కారణంగా ఇవాళ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు.కేజీ నుండి పీజీ వరకు నాకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందన్నారు.విద్యార్థుల పేరెంట్స్ శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్ట భద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేయాలనే ఆలోచన ఉందన్నారు.



శాశన మండలిలో నా వాయిస్ వినిపిస్తా.. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎన్రోల్ మెంట్ స్టార్ట్ చేసామని గుర్తు చేశారు.ఇప్పటికే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న అన్నారు.ఏ పార్టీ తో ప్రస్తుతం సంబంధం లేకుండా ఉన్నాను. అవసరం అయితే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయాలనీ అనుకుంటున్నా అన్నారు. 3 తరాల జనరేషన్ తో సత్సంబంధాలు కలిగి ఉన్నాను అన్నారు. అందరికి ఉపయోగ పడే కార్యక్రమాలు చేపడుతూ రాజకీయ వేత్తగా రావాలని అనుకుంటున్నా నని తెలిపారు.

రాజకీయం లోకి వచ్చినా కూడా విద్యా వ్యవస్థను వదిలేది లేదు. భవిష్యత్ లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొన సాగిస్తామన్నారు.
రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తూ సక్సెస్ అవుతా నన్నారు.
మీ అందరి ఆశీస్సులు కావాలన్నారు.

## బోధనాసుపత్రుల్లో డైట్ బకాయిలు చెల్లించండి
### రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ బోధనాసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులు, సేవలు అందిస్తున్న వైద్యులకు ఆహారపదార్థాలు సరఫరా చేసే డైట్ క్యాంటిన్‌కు సంబంధించి బకాయి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ హస్పిటల్స్ డైట్ క్యాంటిన్ సప్లయిర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు ఆయా ఆస్పత్రుల డైట్ క్యాంటిన్ నిర్వహణ కాంట్రాక్టు యాజమానులు మంగళవారం సంబంధిత వైద్య ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోషియేషన్ ప్రతినిధులు మాట్లాడుతు నిబంధనల ప్రకారం డైట్ బిల్లుల బకాయిలు కేవలం మూడు నెలలకు మాత్రమే పరిమితమని, పలు ఆస్పత్రుల్లో ఆరు నెలల నుంచి ఏడాది వరకు కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్



టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గాంధీ ఆస్పత్రి డైట్ క్యాంటిన్‌కు రూ. 3.40 కోట్లు, ఉస్మానియాకు రూ. 2.50, నీలోఫర్ డైట్‌కు రూ.1.50 కోట్లు, మెహబూబ్‌నగర్ జీజీహెచ్‌కు రూ.46 లక్షలు, కరీంనగర్ జీజీహెచ్‌కు రూ. 62 లక్షలు, వనపర్తి జీజీహెచ్, టీబీకి రూ.97 లక్షలు, ఇలా పేట్లబురుజు, సంగారెడ్డి, సూర్యాపేట డైట్ క్యాంటిన్లకు కోట్లాది రూపాయల డైట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు సంబంధిత వైద్యఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శులకు వినతిపత్రాలు పంపినట్లు తెలిపారు. బకాయిలు చెల్లించకుంటే కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలంగాణ హస్పిటల్స్ డైట్ క్యాంటిన్ సప్లయిర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

## జనగామ కాంట్రాక్టర్ కు ఉత్తమ అవార్డు

**జనగామ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన కాంట్రాక్టర్, సమైక్య పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అలీమొద్దీన్ (బాబా) కు ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డు దక్కింది. ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో వరంగల్లోని ఎస్వి కన్వెన్షన్ హాల్లో 'ఏషియన్ కలర్ అవార్డ్స్ 2024' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ కాంట్రాక్టర్లకు అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా జనగామ జిల్లా నుంచి అలీముద్దీన్ ఉత్తమ అవార్డులు ఏషియన్ పెయింట్స్ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఏషియన్ పెయింట్స్ పురోగతిలో కాంట్రాక్టర్ల కృషి మరువలేనిదని సంస్థ ప్రతినిధులు కొనియాడారు.



## ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్



**జనగామ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయుల సమావేశంలో, ప్రధానో పాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్ ను ఎన్నుకున్నట్లు హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రేయస్సుకు, పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పిఎస్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా మండల నోడల్ ఆఫీసర్ గా పదోన్నతులు కల్పించి,పాఠశాలల తనిఖీ చేసే అధికారాన్ని కల్పించాలని కోరారు. పాఠశాల సముదాయ కేంద్రాల (స్కూల్ కాంప్లెక్స్)కు బదులు, గతంలో మాదిరి టి.సి. సెంటర్లను పునరుద్ధరించి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా టీ.సి.కేంద్రాల పరిధిలోని ఉపాధ్యాయుల సిబ్బంది జీతభత్యాలు చేసే విధంగా డిడిఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన మెమొరండాన్ని త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అందజేయనున్నట్లు తెలిపారు.

## కోరుట్ల లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**కోరుట్ల సెప్టెంబర్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని కోరుట్ల రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య అనిల్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, రజక సంఘం అధ్యక్ష కార్యవర్గం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య మాట్లాడుతు నిజాం రజాకార్ల దామనకాండకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మతో పాటు ఎంతో మంది వీరులు ప్రాణత్యాగం చేశారన్నారు. సిపిఐ నాయకులు సూతారి రాములు, మాట్లాడుతు నిజాం నవాబుకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ప్రజాఉద్యమాన్ని నిర్మించి మహిళ సంక్షేమం కోసం పోరాటాలు చేసింది.అలాగే రజక సంఘం అధ్యక్షులు నిమ్మల వెంకట్ నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన చాకలి ఐలమ్మ అడుగుజాడలో నేటి సమాజం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు రజక సంఘం అధ్యక్షులు నిమ్మల వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షులు బుర్ర గళ్ళ నారాయణతో పాటు చంద్రగిరి శంకర్, నాగేల్లి లక్ష్మీనారాయణ, కొమ్మనపల్లి శ్రీనివాస్, గొల్లపల్లి అంజయ్య, మునిగంటి గంగాధర్ పాల్గొన్నారు.



## వీరనారి 'చాకలి ఐలమ్మ' స్ఫూర్తితో ఉద్యమించాలి



**జనగామ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు అన్నారు. మంగళవారం రఘునాథపల్లి సిపిఎం ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశానికి రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అధ్యక్షత వహించగా ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ ఘనంగా నివాళులర్పించిన అనంతరం నాగరాజు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొదటి తిరుగుబాటు ఐలమ్మ చేశారన్నారు బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అని వెట్టి చేసే రోజులలో దేశ్ముఖ్ అనుచరులను తరిమికొట్టిన తెలంగాణ పోరు బిడ్డ ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య చెరుకు రాజు కడారి యాదగిరి చెరుకు శ్రీనివాస్ నరేందర్, వెంకటయ్య, రాములు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో 9 మంది ఎమ్మార్వోల బదిలీ

**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలోని తొమ్మిది మంది తహశీల్దార్ లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కథలాపూర్ ఎమ్మార్వో గా వి. వినోద్ ను పెగడపల్లి ఎమ్మార్వోగా రవీందర్ నియామకమయ్యారు. పెగడపల్లిలో పని చేసిన ఆర్.శ్రీనివాస్ ను మెట్ పల్లి కి, కథలపూర్ లో పనిచేస్తున్న ముంతాజ్బుద్ధిన్ బీర్పూర్ బదిలీ కాగా అక్కడ ఉన్న ఏ. శ్రీనివాస్ జగిత్యాల రూరల్ కు, రూరల్ ఎమ్మార్వో గా ఉన్న సి. రామ్ మోహన్ జగిత్యాల అర్బన్ కు బదిలీ చేశారు. జగిత్యాల రూరల్ ఎమ్మార్వో గా ఉన్న వరందన్ సారంగాపూర్ కు అక్కడ ఉన్న జి. రమేష్ ను కొడిమ్యాలకు బదిలీ చేయగా కొడిమ్యాల ఎమ్మార్వో గా పని చేసిన బి. రాజమణి కోరుట్ల డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు.

# చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ 39వ చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూస్వాములు, రజాకార్లు, నిజాం దొరల పెత్తనానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన ధీర వనిత అయిన చాకలి ఐలమ్మ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఆమె చరిత్ర గురించి తెలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అటువంటి వీర నారీ చాకలి ఐలమ్మ మన జనగామ జిల్లాకు చెందడం చాలా గర్వకారణమన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు, రజక సంఘం అధ్యక్షులు, నాయకులు, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు అని ఆమె విరోచిత పోరాటాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు, రజక సంఘం అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా పి అర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన బోయిని పెల్లి ఆనంద్ రావు గారు ప్రధాన కార్యదర్శిగా యాల్ల అమర్నాథ్ రెడ్డి గారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలవగా శుభా కాంక్షలు తెలిపి, అభినందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ శ్రీదేవీ , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# అదే జరిగి ఉంటే లక్షల మంది ప్రాణాలు పోయేవి: అనిత

- ప్రకాశం బ్యారేజీకి బోట్లు కొట్టుకొచ్చేటట్టు చేశారన్న అనిత
- ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా సిద్ధమయ్యారని మండిపాటు
- అలాంటి వారిని దేశద్రోహులుగా పరిగణించాలని వ్యాఖ్య



**అమరావతి,(ప్రజా మంటలు) :** ప్రకాశం బ్యారేజీకి బోట్లు కొట్టుకు రాలేదని, కొట్టుకు వచ్చేటట్టు చేశారని ఏపీ హెూం మంత్రి అనిత అన్నారు. బ్యారేజీని ఢీకొన్న ఐదు బోట్లు ప్రమాదవశాత్తు రాలేదని... ఇది మేన్ మేడ్ ఇన్సిడెంట్ అని చెప్పారు. తొలుత బోట్లు కొట్టుకొచ్చాయనే అనుకున్నామని... కానీ ఘటనపై విచారణ జరిపించిన తర్వాత షాకింగ్ విషయాలు తెలిశాయని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కుట్ర చేశారని... ఇందులో భాగంగా విధ్వంసం సృష్టించేందుకు, ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వాళ్లు సిద్ధమయ్యారని... అలాంటి వాళ్లను దేశద్రోహులుగా పరిగణించాలని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టాలని ఎవరనుకుంటున్నారనే విషయంపై ప్రజలు కూడా చర్చించుకోవాలని సూచించారు.సాధారణంగా బోట్ల వెయిట్ ని, సైజును బట్టి వాటిని కడతారని... పెద్ద బోట్లను ఐరన్ వైర్లతో కడతారని అనిత చెప్పారు. చిన్నచిన్న బోట్లను కూడా ఒకదానికొకటి కట్టరని... ఎందుకంటే ఒకటి కొట్టుకుపోతే మిగిలినవి కూడా కొట్టుకుపోతాయని అన్నారు. అలాంటిది 40 నుంచి 50 టన్నుల బరువుండే మూడు పెద్ద బోట్లను నైలాన్ తాడుతో కట్టారని చెప్పారు. ఉద్ధండరాయునిపాలెం రేవులో ఉండాల్సిన ఈ బోట్లు ఇక్కడకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.ఈ బోట్లు కౌంటర్ వెయిట్లను తాకడంతో ప్రమాదం తప్పిందని... అదే డ్యామ్ పిల్లర్లను తాకి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని... లక్షలాది మంది ప్రాణాలు పోయేవని అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని ఏం చేయాలని ప్రశ్నించారు. ఈ బోట్ల యజమానులు వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం అనుచరులని చెప్పారు. బోట్లు ఢీకొన్న ఘటన వెనుక ఇంకా ఏయే కోణాలున్నాయో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



మల్లాపూర్ మండల మొగిలిపేట గ్రామంలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన రజక సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, వీడిసి సభ్యులు

# యెకీన్ పూర్ లో గణేశ మండపం వద్ద అన్నదానం

## ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**కోరుట్ల సెప్టెంబర్ సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం యెకీన్ పూర్ లో ఎవర్ గ్రీన్ యూత్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి యూత్ సభ్యుల పిలుపు మేరకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, అనంతరం వారిని ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పూజ కార్యక్రమంలో పాల్గొని గణేష్ విగ్రహం వద్ద కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని కాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు అలాగే భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హైకోర్టులో టీడీపీ బహిష్కృత నేత పిటిషన్..

## లైంగిక వేధింపుల కేసు కొట్టేయాలని వినతి




**అమరావతి,(ప్రజా మంటలు) :** తెలుగుదేశం బహిష్కృత నేత, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన లైంగిక వేధింపుల కేసు కొట్టేయాలని కోరారు. ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా, ఆరోపణల్లో నిజానిజాలు శోధించకుండా పోలీసులు కేసు నమోదు చేశారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.జూలై, ఆగస్టు నెలల్లో ఘటన జరిగితే ఇంత ఆలస్యంగా ఇప్పుడెందుకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ ఘటన హనీట్రాప్‌గా ఆదిమూలం పేర్కొన్నారు. 72 సంవత్సరాల వయసులో గుండెకు స్టెంట్ వేయించుకున్నట్లు ఆయన తెలిపారు.తనపై సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం.. లైంగిక దాడికి పాల్పడినట్లు నియోజకవర్గం మహిళ.. తెలుగుదేశం హైకమాండ్‌కు ఫిర్యాదు చేసింది. ఆధారాలతో ఆమె కంప్లంట్ చేసింది. దీంతో టీడీపీ అధిష్టానం ఆదిమూలంను తెలుగు దేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనంగా మారింది. మాట్లాడాలంటూ హెూటల్‌కు పిలిచి తనపై అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితురాలు ఆరోపించింది. హైదరాబాద్‌కు వచ్చి మీడియా ముందు విషయాలు వెల్లడించింది.

# జగన్ పాలన మొత్తం నేరపూరితమే: వర్ల రామయ్య

- ప్రకాశం బ్యారేజ్ ను ధ్వంసం చేయాలనుకున్నారన్న వర్ల
- బోట్లు సరిగా ఢీకొని ఉంటే పెద్ద ప్రమాదం సంభవించేదని వ్యాఖ్య
- సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టిన ఘనత జగన్ దని విమర్శ



**అమరావతి,(ప్రజా మంటలు) :** వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలన అంతా నేరపూరితమే అని ఆయన చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ ను కుట్ర పూరితంగా ధ్వంసం చేయాలని అనుకున్నారని... ఇది దేశ ద్రోహమని అన్నారు. ప్రకాశం బ్యారేజ్ ను బోట్లు ఢీకొనేలా జగన్ ప్లాన్ చేశారని ఆరోపించారు. ఒకవేళ ఈ బోట్లు బ్యారేజ్ ను సరైన విధంగా ఢీకొని ఉంటే దివిసీమ ఉప్పెన కంటే పెద్ద ప్రమాదం సంభవించి ఉండేదని అన్నారు. బ్యారేజ్ కింద ఉన్న ఊర్లన్నీ మునిగిపోయి ఘోరమైన విపత్తు సంభవించి ఉండేదని చెప్పారు.వైఎస్ వివేకాను హత్య చేసిన కేసులో సీబీఐ అధికారులపై కూడా కేసుల పెట్టిన ఘనత జగన్ దని వర్ల మండిపడ్డారు. కోడికత్తి కేసులో ఒక దళిత యువకుడిని ఐదేళ్లు జైల్లో పెట్టించింది కూడా జగనేనని విమర్శించారు. గత ఎన్నికల్లో కూడా జగన్ గులకరాయి డ్రామా ఆడారని ఎద్దేవా చేశారు.రాజకీయాల కోసం 33 మంది అవ్వాతాతల చావుకు జగన్ కారణమయ్యారని దుయ్యబట్టారు. ప్రకాశం బ్యారేజ్ ను ఢీకొన్న బోట్లకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులు ప్రకాశం బ్యారేజ్ పై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు.

# ఘనంగా కొనసాగుతున్న

## గణేష నవరాత్రి వేడుకలు



**జగిత్యాల సెప్టెంబర్ 10 (ప్రజా మంటలు) :** జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన భవనం లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో నాలుగవ రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు పూలు,పండ్లు వివిధ రకాలైన నైవేద్యాలను సమర్పించి గణనాథున్ని భక్తి,శ్రద్ధలతో పూజించారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రెస్ క్లబ్ వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ వినాయకుని అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు.

# వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 39వ వర్ధంతి



**గొల్లపల్లి సెప్టెంబర్ 10 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలో వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్తయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం వ్యవసాయ రైతంగా పోరాటం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత రగిలిచిన అగ్గిని కణం ఎంతో మంది వీర నారులకు గోరు ముద్దలు తినిపించి విప్లవ భావాలు పెంపొందించిన నిప్పుల కొలిమి దొరల గుండెల్లో సింహ స్వప్నం వీర వనిత బహుజనుల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కలకోట సత్తయ్య, మాజీ సర్పంచ్ నిశాంతి రెడ్డి, మాజీ వైసీపీ సత్తయ్య, మండల రజక సంఘం కార్యదర్శి నేరెళ్ల మహేష్, ఓరగంటి తిరుపతి, వివిధ కులాల సంఘ నాయకులు బహుజనులు, పుర ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం..



**అమరావతి,(ప్రజా మంటలు) :** చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుడమేరు, కృష్ణానది వరదలను వైసీపీ నేతలపై కక్ష తీర్చుకోవటానికి చంద్రబాబు ఉపయోగించటం దురదృష్టకరమని ఆరోపించారు.ప్రకాశం బ్యారేజ్‌ను 3 బోట్లు ఢీకొన్న ఘటనకు వైసీపీ కుట్ర కారణమని చంద్రబాబు అపవాదు వేస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని అంబటి రాంబాబు పేర్కొన్నారు. గతంలో లేనంత వరద వల్ల ఎగువ నుంచి ప్రవాహంతో వందల బోట్లు కొట్టుకు వచ్చాయి.. దిగువకు చిన్న బోట్లు బ్యారేజ్ నుంచి కిందకి కొట్టుకు పోతే, పెద్దగా ఉన్న 3 బోట్లు మాత్రం బ్యారేజ్ దగ్గర చిక్కుకు పోయాయన్నారు. లోకేష్ తో ఫోటో దిగిన ఉషాద్రి కూడా వైసీపీ నేతగా చెబుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. అసలు వరద వస్తుందని ముందే హెచ్చరిక చేయాల్సిన ప్రభుత్వం.. ఆ పని చేయలేదని ఆరోపించారు.కేంద్రంలో బీజేపీ.. ఏపీలో జనసేన అండగా, చంద్రబాబు ఇలా చేయటానికి ప్రధాన కారణం జగన్ అని అంబటి రాంబాబు తెలిపారు. జగన్ అంటే చంద్రబాబుకు భయం.. ఈ ఎన్నికల్లో గెలుపు తమ సొంత గెలుపు కాదని.. అందరిదీ అనే విషయం చంద్రబాబుకి తెలుసన్నారు. జగన్ వెనుక 40 శాతం ఓటు బ్యాంక్ ఉండటంతో వైసీపీని అణిచివేయాలని చంద్రబాబు ఆలోచన అని పేర్కొన్నారు. పడవలకు వేసే సహజ రంగులను వైసీపీకి ముడి పెడుతున్నారని.. వరదలు వచ్చి 10 రోజులు గడుస్తున్న బాధితులకు సాయం అందటం లేదని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com